www.kalamjyothi.com


# కలంజ్యోతి

రేపటి కోసం

సోమవారం

03.02.2025

WANTED విలేఖరులు కావలెను




'కలంజ్యోతి' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది. ప్రజలకు, ప్రభుత్వానికి, నాయకులకి మధ్య సమాచార వారధిగా, ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పాఠకుల దిక్సూచిగా 'కలంజ్యోతి' పాఠకుల మన్ననలను పొందుతున్నది. మరింత నాణ్యమైన వార్త సమాచారాన్ని, వార్త ప్రపంచాన్ని విస్తరించడానికి ప్రజలకు అందించాలనే సంకల్పంతో నియోజకవర్గ, మండలాల వారీగా కంట్రీబ్యూటర్లు నియమించుకోవాలని భావిస్తున్నాము.

సెల్ : 9494 009 003



# లెక్క తేలింది!

## రాష్ట్రంలో 46.25శాతం బీసీలు

### కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

- రాష్ట్రంలో 1,12,15,134 కుటుంబాలు
- 17.43 శాతం జనాభాతో ఎస్సీలు
- కేబినెట్ సబ్ కమిటీకి ప్లానింగ్ కమిషన్ నివేదిక
- రేపు కేబినెట్ సమావేశం ముందుకు సర్వే రిపోర్ట్
- అదే రోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో కులగణనపై చర్చ

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

రాష్ట్రంలో కులాలు.. కుటుంబాల లెక్క ఎట్టకేలకు తేలింది. మొత్తం 1,12,15,134 కుటుంబాలు ఉన్నట్లు వెల్లడైంది. 46.25 శాతం జనాభాతో బీసీలు అగ్రస్థానంలో నిలవగా.. ఎస్సీలు 17.43 శాతం జనాభాతో రెండో స్థానంలో నిలిచారు. ఓసీలు 15.79 శాతం, ముస్లిం మైనార్టీలు 12.56, ఎస్టీలు 10.45శాతం జనాభా కలిగి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ప్రజా ప్రభుత్వం ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సంబంధిత అంశాలను అధ్యయనం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. దాదాపు 50 రోజుల పాటు సాగిన ఈ కులగణన సర్వే నివేదిక ను ప్లానింగ్ కమిషన్ అధికారులు ఆదివారం రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి అందజేశారు. సర్వేలో భాగంగా రాష్ట్రంలోని కులాల వారీగా ప్రజల వివరాలు, వారి ఆర్థిక స్థితిగతులు, వాళ్లు పొందుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రభుత్వం సేకరించింది. ఎంత మంది ఏ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితితో పాటు.. ఆర్థిక,విద్య,ఉపాధి అవకాశాలు ఎలా ఉన్నాయి అనే వివరాలు తెలుసుకున్నది. వీటితో పాటు రాజకీయపరంగా ఏ సామాజిక వర్గం వెనుకబడి ఉంది.. ఎవరికి ఎంత ప్రాధన్యత ఇవ్వాల్సి ఉంది..అన్న అంశంపైనా స్పష్టతకు వచ్చింది. ఈ క్రమంలో రాజకీయాల్లోనూ కుల ప్రాతినిధ్యంపై దృష్టిసారించిన కాంగ్రెస్ సర్కార్ కులగణనలో తేలిన లెక్కల ప్రకారం కులాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని భావిస్తున్నది.

తాజాగా సర్వే తో తేలిన అంశాలు, వివరాల ప్రకారం.. ఏయే సామాజిక

మిగతా 2లో



## ఎన్నికలు ముగిసే వరకు

# ప్రజావాణి రద్దు

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి కలెక్టరేట్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

– కలంజ్యోతి, నిర్మల్



# పది రోజుల్లో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

## మంత్రి పొంగులేటి

**కలంజ్యోతి, హైదరాబాద్ :**

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 15వ తేదిపే ఈ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. కులగణనపై ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందిందని చెప్పిన ఆయన.. రేపు అసెంబ్లీలో దీన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకున్న తర్వాత ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి తొలి వారంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మంత్రి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిచారు. అలాగే రాష్ట్రంలో అర్హులందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. రెండు లేదా మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని చెప్పారు. ఇదిలాఉండగా..రాష్ట్రంలో మొత్తం 12,845 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 1,13,328 వార్డులు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కులగణన కూడా పూర్తి చేసింది.

2
కలంజ్యోతి
సోమవారం 03.02.2025

# బాసరకు పోటెత్తిన భక్తులు

## భారీగా భద్రతా ఏర్పాట్లు

### మౌలిక వసతుల ఏర్పాట్లపై భక్తుల అసంతృప్తి





**కలంజ్యోతి, నిర్మల్ :** హిందువులు అత్యంత పవిత్రంగా భావించే వసంత పంచమి సందర్భంగా నిర్మల్ జిల్లా బాసరకు భక్తులు భారీగా పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు తమ చిన్నారుల అక్షరాభ్యాసం కోసం బారులుదీరారు. అక్షరాభ్యాసానికి వసంత పంచమి ప్రశస్తమైన ముహూర్తంగా పేరుపొందడంతో భారీగా భక్తులు తమ చిన్నారులతో చేరుకోవడంతో బాసర జనసంద్రంగా మారింది. ఇదిలా ఉండగా క్యూలైన్లలో సరైన ఏర్పాట్లు లేకపోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 10 మంది ఇన్స్పెక్టర్లు, 22 ఎస్ఐలు, ముగ్గురు మహిళ ఎస్సైలు, 200 మంది కానిస్టేబుళ్లు, 50 మంది మహిళా కానిస్టేబుళ్ళను విధుల్లో నియమించారు. దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి చోట సీసీటీవీ ఏర్పాటు చేశారు.



# నకిలీ నోట్ల చలామణీ

## నిర్మల్‌లో ఇద్దరి అరెస్టు



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లాలో నకిలీ నోట్ల చలామణీ కలకలం రేపింది. ఆదివారం జరిగిన ఘటన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో కూరగాయలు కొని నకిలీ రూ.500 నోట్లను మార్చే యత్నం చేస్తుండగా స్థానికులు గమనించి ఫిర్యాదు చేశారు. నిర్మల్ జిల్లా తానూరు మండలం బొంద్రట్ కు చెందిన షేక్ ఖదీర్, సొంకేడే సురేష్ లు రూ.140 విలువైన కూరగాయలు కొని రూ.500 నోటు ఇచ్చారు. అయితే కూరగాయల వ్యాపారికి అనుమానం వచ్చి వేరే నోటు ఇవ్వాలని పట్టుబట్టాడు. అయినా వారు అదే నోటు ఇస్తుండటంతో అనుమానం రాగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెట్రోలింగ్ డ్యూటీ లో ఉన్న ఎస్సై అశోక్ అక్కడికి చేరుకుని నిండితులిద్దరిని పట్టుకుని విచారించారు. మరో నిందితుడు సందీప్ పొకర్ని పరారీలో ఉన్నాడు. నిందితుల వద్ద నుంచి 83 నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు.

**మహారాష్ట్ర కేంద్రంగా చలామణీ?**

ఇదిలా ఉండగా నిందితుల స్వస్థలం మహారాష్ట్రకు సమీపంలో ఉన్న నేపథ్యంలో నకిలీ నోట్ల దందా మహారాష్ట్ర కేంద్రంగా కొనసాగుతుందని అనుమానాలు తలెత్తుతున్నాయి.

# గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి : వరంగల్ కలెక్టర్ సత్య శారద దేవి





**కలంజ్యోతి, నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అందించాలని సూచించారు. రాబోయే పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థుల కు మంచి భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ఎస్సై, ఆర్ ఐ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీడీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా శాంత

**కలంజ్యోతి, మల్యాల :** బీడీ ఫెడరేషన్ (ఏఐటీయూసీ విభాగం) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా మల్యాలకు చెందిన కొక్కుల శాంత ఎన్నికయ్యారు. జిల్లాలోని కోరుట్లలో జరిగిన రాష్ట్ర 2 వ మహాసభల సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గోవర్దన్, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, కోశాధికారి ముక్రం ఆధ్వర్యంలో ఎన్నికైనట్లు శాంత తెలిపారు. కాగా, శాంత నియామకం పట్ల మల్యాలకు చెందిన మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం శాంతను అభినందించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గాండ్ల జ్యోతి, బాలే జయశ్రీ, చిప్ప గంగవ్వ, సోన్నకుల మమత, గాలి రాధ, సోన్నకుల లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

కలంజ్యోతి
3
సోమవారం 03.02.2025 Local News

# కేంద్ర బడ్జెట్టా? బీహార్ రాష్ట్ర బడ్జెట్టా?

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**కలంజ్యోతి, జగిత్యాల :**

కేంద్ర బడ్జెట్.. బీహార్ రాష్ట్ర బడ్జెట్ గా కనపడుతుందని, దేశ జీడీపీలో 5 శాతం సమకూర్చుతున్న తెలంగాణకు నిధుల కేటాయింపుల్లో వివక్ష చూపుతున్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. వికసిత భారత్ అంటూ ఉదరగొడుతున్న నరేంద్ర మోడీ పదేళ్లుగా 2015 మార్చ్1 బడ్జెట్ నాటికి దేశ అప్పు రూ.62లక్షల కోట్లు అండగా పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన ప్రగతి రూ.1,80,000కోట్లు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర విభజన హామీలు బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐఐఎం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ లో ఉసే లేదని విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కులు కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంతో సన్నిహితంగా ఉంటు రాష్ట్రానికి నిధుల సాధన కోసం కృషి చేస్తున్న బడ్జెట్ లో తెలంగాణకు మొండి చెయ్యి చూపారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య సఖ్యత లేకపోవడంతో పదేళ్లు తెలంగాణ ప్రజలు తమ హక్కులు కోల్పోయారని, రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, మెట్రో రైలు, మూసి పునరుద్ధరణ పథకం ప్రాజెక్టుల కోసం రూ.1లక్ష



63 వేల నిధుల కోసం ప్రతిపాదనలు పంపితే ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసుకున్న బడ్జెట్ లో నిధులు కేటాయింపులు చేయదన్నారు. ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే ఢిల్లీ ప్రత్యామ్నాయ మార్గం అయితదని పేర్కొన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు జాతీయ హోదా కల్పించకపోవడంతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. బడ్జెట్ లో తెలంగాణ అనే పదమే ఉచ్చరించక పోవడంతో దేశంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నదనే కనీస ఆలోచన అయిన కేంద్రానికి ఉన్నదా? అని అనుమానం వ్యక్తం చేశారు. రానున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ గెలుస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు.

### నేడు నిరసన కార్యక్రమం : అడ్లూరి

అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పై తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం పై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు.. రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న నిధులు తీసుకురాలేక పోయారని విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నప్పటి నుండి ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి నిధులు కేటాయిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో వివక్షపై జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర బడ్జెట్ లో వివక్షపై నేడు నిరసన



**కలంజ్యోతి, నర్సాపూర్ :** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు వివక్ష చూపడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ పిలుపుమేరకు సోమవారం నర్సాపూర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి టీపీసీసీ, పార్టీ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు

## డీఈఓకు నివేదిక సమర్పించిన ఎంఈఓ

**కలంజ్యోతి, నిర్మల్ :** సమాజంలో ఉన్నతంగా భావించే వృత్తి ఉపాధ్యాయ వృత్తి. ఐతే ఈ వృత్తిలో ఉండి విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు రెండు రోజుల క్రితం ఒక విద్యార్థిని తో అసభ్యంగా ప్రవర్తించాడు. ఎక్కడ పడితే అక్కడ తాకి ఇబ్బంది పెట్టాడు.దీంతో సదరు విద్యార్థిని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పింది. మరుసటి రోజు విద్యార్థిని తాలూకు బంధువులు పాఠశాలకు చేరుకుని ఆ ఉపాధ్యాయుని నిలదీశారు. ఆగ్రహంతో చేయి చేసుకున్నారు. మరో సారి ఇలాంటి ఘటన పునరావృతం కానీయరాదని హెచ్చరించి వెళ్ళిపోయారు. కాగా ఈ ఘటనతో ప్రమేయమున్న సదరు ఉపాధ్యాయుడు గతంలో కూడా ఇలాగే వ్యవహరించిన నేపథ్యంలో దేహ శుద్ధి చేసారని సమాచారం. ఇదిలా ఉండగా జరిగిన ఘటనపై మండల విద్యాధికారి మేచినేని కిషన్ రావు వివరాలు సేకరించారు. సదరు ఉపాధ్యాయుని వ్యవహార శైలి కారణంగా పాఠశాలకు విద్యార్థినులు వచ్చేందుకు జంకుతున్నారని, సెలవుపై వెళ్లాల్సిందిగా ఆదేశించినట్లు సమాచారం. ఈ విషయంపై మండల విద్యాధికారి కిషన్ రావు ను వివరణ కోరగా విచారణ జరిపినట్లు తెలిపారు. విచారణా నివేదికను తదుపరి చర్యల నిమిత్తం జిల్లా విద్యాధికారి కి సమర్పించినట్లు పేర్కొన్నారు.

# లెక్క తేలింది!

▸▸ మొదటిపేజీ తరువాయి

వర్గాలకు న్యాయం చేయాల్సి ఉంటుంది.. ఎవరికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సి ఉంటుంది అనేది స్పష్టత వస్తుందని ఇది వరకే ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ ప్రకారం ముందుకు వెళతామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు.. కులగణనలో తేలిన అంశాలతో.. ప్రస్తుతం అమలవుతన్న సంక్షేమ ఫలాలు ఏ కులాలకు చెందిన ఎంత మందికి అందుతున్నాయి.. వెనకబడిన కులస్తుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేసే కొత్త పథకాల విషయంలోనూ.. ఏ సామాజిక వర్గానికి ఎంత న్యాయం చేయాలన్న సమాచారం లభించనుంది. దీంతో అన్యాయం జరిగిన వర్గాలకు కూడా న్యాయం చేకూరే అవకాశం ఉంది.

### ఫినిషింగ్ టచ్

కీలకమైన బీసీ రిజర్వేషన్లను తేల్చే అంశాన్ని చివరి అంకానికి చేరింది. రేపు ఉదయం ప్రత్యేక భేటీ కానున్న రాష్ట్ర కేబినెట్ కులగణన నివేదికపై చర్చించనుంది. అదేరోజు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. అందులో కులగణన నివేదికపై స్వల్పకాలిక చర్చ నిర్వహిస్తారు. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి కులగణణ నివేదిక అందింది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై ఒక నిర్ణయం తీసుకుని,



పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్‌రెడ్డి సర్కార్ యోచిస్తున్నది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపే అవకాశం ఉంది.

### కులగణన సర్వేలోని ముఖ్యాంశాలు

- రాష్ట్రంలోని వివరాలు అందించిన వారు 3,54,77,554 మంది
- మొత్తం వివరాలు అందించిన కుటుంబాల సంఖ్య 1,12,15,134
- కులగణన సర్వేలో పాల్గొన్న జనాభా 96.90 శాతం
- సర్వేలో పాల్గొనని జనాభా 3.10 శాతం
- కులగణన సర్వే ప్రకారం రాష్ట్రంలో ఎస్సీలు 61,84,319 (17.43శాతం)
- ఎస్టీలు 37,05,929 (10.45శాతం)
- రాష్ట్రంలో బీసీలు 1,64,09,179 (46.25శాతం)
- మొత్తం ముస్లిం జనాభా 44,57,012 ( 12.56శాతం)
- ఇందులో ఓసీ ముస్లింలు 35,76,588 (10.08శాతం), బీసీ ముస్లింలు 8,80,424 (2.48శాతం)
- ఓసీల జనాభా 15.79శాతం



# సో బ్యూటిపుల్!

పాయల్ రాజ్‌పుత్ 'ఆర్‌ఎక్స్100' చిత్రంతో పరిచయం అయిన తన అందం, అభినయం నటనతో ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడంతో అమ్మడుకి వరుస అవకాశాలు వచ్చాయి. పలు చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన పాయల్ 'మంగళవారం' హిట్ అందుకుంది. గత ఏడాది 'రక్షణ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం పాయల్ ఓ పాన్ ఇండియా మూవీతో రాబోతుంది. ఏకంగా 6 భాషల్లో రిలీజ్ అవుతున్న ఈ సినిమాకు 'వెంకటలచ్చిమి' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. దీనిని ముని తెరకెక్కిస్తుండగా.. రాజా, ఎన్ఎస్ చౌదరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానుంది. అయితే షూటింగ్స్ లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ పాయల్ నెట్టింట వరుస పోస్టులు పెడుతూ అభిమానులకు దగ్గరగా ఉంటుంది. తాజాగా, ఈ అమ్మడు ఎల్లో కలర్ లెహంగాలో ఉన్న ఫొటోలు షేర్ చేసింది. నగలు ధరించి గార్జియస్ లుక్‌లో మెరిసిపోతూ కనిపించింది. ఈ పోస్ట్‌కు 'నేను ఏంజెల్‌ను కాదు' అనే క్యాప్షన్ జత చేసింది. ఇందులో ఆమె పెళ్లి కూతురిగా రెడీ అయి అందరికీ షాకిచ్చింది. వధువులా దుపట్టాను తలపై వేసుకోవడంతో అంతా పెళ్లి చేసుకోబోతుందని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం పాయల్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక వాటిని చూసిన వారంతా ఏంజెల్, సో బ్యూటిఫుల్, సూపర్ అని కామెంట్లు చేస్తున్నారు.